19 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 20 అక్టోబర్ 2025 పేజీలు 16

# జిల్లా ప్రజలందరికి దీపావళి పండుగ శుభకాంక్షలు




–హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సిటీ బ్యూరో,వేంజర్ న్యూస్ః చీకట్లను తొలగించి వెలుగును అందించే పండుగయే దీపావళి పండుగఅని,ఈ దీపావళి అందరి ఇళ్ళల్లో సరికొత్త వెలుగు రేఖలను ప్రసాదించాలని,జిల్లా ప్రజలందరికి ప్రత్యేకంగా దీపావళి పండుగ శుభకాంక్షలను తెలియజేస్తున్నట్లు హైద రాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఓ ప్రకటనలో తెలిపారు. అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులను నింపే దీపావళి పండుగను ప్రజలందరు కుటుంబ సభ్యులతోకల్సి సంతోషంగా, సురక్షితంగా పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి కోరారు.

దీపావళి పర్వదిన శుభాకాంక్షలు




HAPPY DIWALI

కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు మరియు 'సూర్య' దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు




HOTEL SARASWATHI RESIDENCY
# 8-3-191/2 54/7, Near Nalanda High School, Vengalrao Nagar, S.R. Nagar, Hyderabad - 038.
Ph: 040-23802622, 33, 44.
E-mail: hotelsaraswasthiresidency@gmail.com
Webgsite: www.saraswathiresidency.com

HOTEL SURYA RESIDENCY
H.No.7-1-212/P/1, Near S.R. Nagar Police Station, Shivbagh, Ameerpet, Hyderabad-500 016.
Ph: 040-23744111, 23745111, 23746111
E-mail: suryaresidencyhyd@gmail.com
Webgsite: www.suryaresidency.in

పోలీసు అమరవీరులకి అశ్రునివాళి



విధి నిర్వాహణ లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలు కోల్పోయి అసువులు బాసిన అమర పోలీసులకు అశ్రునివాళి, జోహార్లు!! జోహార్లు!! వారికి ఇవే మా ఘనమైన శ్రద్ధాంజలి....

హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ అధికారులు & సిబ్బంది




CMR SHOPPING MALL
The joy of life

TELANGANA STATE POLICE

ఉప్పల్, షాద్‌నగర్, మేడ్చల్, బిహెచ్ఈఎల్, హయత్‌నగర్ , మియాపూర్

| | | | |
|---|---|---|---|
| సురేందర్ బాబు, C.P. | అనురాధ, D.C.P | కాశిరెడ్డి A.C.P | నాగరాజు C.I., |
| నరసింహ S.I., | వెంకట రెడ్డి S.I., | అరుణ్ కుమార్ S.I., | రాజేశ్వర్, S.I., |

సూర్య
www.suryaa.com
సోమవారం
20 అక్టోబర్ 2025

# నవీన్ యాదవ్‌కి మద్దతుగా యాదగిరి నగర్‌లో ప్రచారం చేసిన సినీ యాక్టర్ సుమన్

● ప్రచారంలో దూసుకుపోతున్న నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్, ● నవీన్ యాదవ్ సతీమణి వర్ష యాదవ్ ● అడుగడుగునా నీరాజనం





జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడ యాదగిరి నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్, నవీన్ యాదవ్ సతీమణి వర్ష యాదవ్, సినిమా హీరో సుమన్ పాల్గొని ప్రజలను ఆత్మీయంగా కలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటు వేయాలని కోరుతూ అభివృద్ధి సమానత్వం సంక్షేమం కోసం కాంగ్రెస్సే ప్రజల ఆశగా నిలబెట్టాలని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..





## వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం ఎంజేపీ ద్వారా బీఎస్సీ (గౌరవ) వ్యవసాయ కోర్సులో ప్రవేశాల ప్రకటన

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ గురుకుల విద్యాసంస్థల సంఘం (ఎంజేపీటిబీసీడబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్) ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో బీఎస్సీ (గౌరవ) వ్యవసాయ కోర్సులో ప్రవేశం కోసం వెనుకబడిన తరగతుల విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 21వ తేదీ నుండి 29వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సంఘ కార్యదర్శి బడుగు సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులో ప్రవేశం కోసం మధ్యవిద్యలో జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం (బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ) గ్రూపులో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అలాగే తెలంగాణ రాష్ట్ర ఇంజినీరింగ్, వ్యవసాయ, వైద్య ప్రవేశ పరీక్ష %-% 2025లో అర్హత సాధించి ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 1,50,000/-కు మించకూడదు. పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 2,00,000/-కు మించకూడదని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ప్రవేశ పత్రం మరియు దరఖాస్తు నమూనాను ఎంజేపీ వెబ్‌సైట్ మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందవచ్చని తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి 29వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు రుసుము వెయ్యి రూపాయలు ఆన్‌లైన్ చెల్లింపు విధానం ద్వారా చెల్లించాల్సి ఉంటుందని, అవసరమైన అన్ని ధ్రువపత్రాలను దరఖాస్తుతో పాటు జతచేయాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక ఇంజినీరింగ్, వ్యవసాయ, వైద్య ప్రవేశ పరీక్ష %-% 2025లో సాధించిన ర్యాంకుల ఆధారంగా జరుగుతుందని బడుగు సైదులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు కార్యాలయ పనిదినాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 040%-%23328266 నంబరుకు సంప్రదించవచ్చని లేదా ఎంజేపీ ప్రవేశ విభాగానికి ఇమెయిల్ ద్వారా సమాచారం పంపవచ్చని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్‌కి ఓటు అడిగే హక్కు లేదు

● కేసీఆర్‌కి, రాహుల్‌కి బుద్ధి చెప్పాలి ● జూబ్లీహిల్స్ గెలుపు తో రాష్ట్రంలో మలుపు ● అధికారం ఎక్కడ ఉంటే అసదుద్దీన్ ఒవైసీ అక్కడ వుంటారు.

● దేశ ప్రజలే నా కుటుంబం అన్న వ్యక్తి నరేంద్ర మోడీ ● జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి మద్దతుగా సమావేశం ● -కేంద్ర మంత్రి జి .కిషన్ రెడ్డి




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్, కాంగ్రెస్ కి ఓటు అడిగే హక్కు లేదని కేంద్ర మంత్రి జి .కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయింత్రం జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్దతు గా యూసుఫ్ గూడ డివిజన్ శ్రీకృష్ణ నగర్ లక్ష్మి నర్సింహ నగర్ లో ఏర్పాటు బూత్ లెవెల్ సమావేశానికి కేంద్ర మంత్రి జి .కిషన్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమం లో మాజీ ఎంఎల్ఏ చింతల రామ చంద్రారెడ్డి, తాడూరు శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, కుంభాల గంగరాజు, తాత రవి, డివిజన్ ఇంచార్జ్ నవీన్, కాట్రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఇప్పటివరకు బీఆర్ఎస్, కాంగ్రెస్ అధికారం లో ఉన్నాయి, జూబ్లీహిల్స్ లో సమస్యలు అలాగే వున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, పార్కులు మూలుగుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ లకు ఓటు అడిగే హక్కు లేదు. సౌమ్యుడు దీపక్ రెడ్డి గెలుపు తోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి జరుగుతుంది. బూత్ కి 100 మంది ఖచ్చితంగా వోట్ వేసే విధంగా కృషి చెయ్యాలని, రాష్ట్రం లో మోరీలలో పడి కొట్టుకు పోతున్నారంటే అది ఇక్కడే జరుగుతుందన్నారు. కేటీఆర్ అధికారం లో ఉన్నప్పుడు ఏం చేశారు, ఇప్పుడు వచ్చి ఏం చేస్తారు ఆలోచించాలని అని అన్నారు. ఎన్నికలు ఎవ్వరూ కొట్టుకోలేదు, కానీ తప్పని పరిస్థితి లో ఎన్నికలు జరుగుతున్నాయి. 2014 జరిగిన పోరాటం లో తెలంగాణ రాడానికి బీజేపీ విశేష కృషి చేసింది. తెలంగాణ ని కొట్లాడి తెచ్చిన సందర్భం లో కెసిఆర్ బానిస బతుకుకు దారి తీశారు. తెలంగాణ అంటే కెసిఆర్ కుటుంబం మాత్రమే అని దోచుకున్నారు. తెలంగాణ మిగిలిన బడ్జెట్ పోయి 10 వేల కోట్ల అప్పు తెచ్చారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎన్నో హామీలు ఇచ్చారు, మహిళకు 2,500 ఇస్తా అని కాంగ్రెస్ చెప్పింది, ఇస్తుందా అని అందరూ గుర్తు పెట్టుకోవాలి. మోదీ అప్పు ఇస్తే వడ్డీ కడతా అని చెప్పి 2 ఏళ్లుగా కాంగ్రెస్ కట్టడం లేదు. కాంగ్రెస్ దృష్టి లో ఒక పెళ్లి కూడా కాలేదు, ఓక్ తులం బంగారం ఇస్తా అన్నారు, ఇవ్వలేదు. కాంగ్రెస్ దృష్టి లో నిరుద్యోగులు లేరు, అమ్మాయలకు స్కూటర్ ఇస్తా అన్నారు ఇవ్వలేదు, అనే ఎవర్నయినా చదువుకోవడం లేదని అనుకోవా లా అని ప్రశ్నించారు. విద్యా బరోడా కార్డ్ ఎక్కడ ఉంది? 2 ఏళ్ళు గా ఎం చేశారు. మోసం చేసిన కాంగ్రెస్, కెసిఆర్ కి బుద్ధి చెప్పాలి. ఫామ్ హౌస్ లో ఉన్న ఆయన మాటలు చెప్పారు. మజ్లిస్ పార్టీ వేల కోట్లు సంపాదిస్తుంది. పేద ముస్లిమ్స్ కి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టారని పేర్కొన్నారు. కెసిఆర్ ఆస్తులు సంపాదించి, రాష్ట్రాన్ని పాతాళా నికి తొక్కారు. బీజేపీ అధికారం ఉన్న రాష్ట్రాల్లో అవినీతి లేదు, మోదీ సారథ్యం లో ఉన్న పార్టీ బీజేపీ అని చెప్పారు. మోదీ ఇప్పటికీ నెలకు 5 కేజీల బియ్యం ఇస్తున్నారు. ఇంకా ఇస్తారని తెలిపారు. బీజేపీ కి అవకాశం ఇవ్వాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# వెంకటగిరిలో బీఆర్ఎస్‌కి మద్దతుగా ప్రచారం చేసిన విష్ణు వర్ధన్ రెడ్డి

బీఆర్ఎస్ తోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి సాధ్యం అన్న విష్ణు వర్ధన్ రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మాగంటి సునీతని జూబ్లీహిల్స్ నుంచి గెలిపించాలనే మాజీ ఎంఎల్ఏ విష్ణు వర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వెంకటగిరి లో బీఆర్ఎస్ కి మద్దతుగా విష్ణు వర్ధన్ రెడ్డి ప్రచారం చేశారు. యూసుఫ్ గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, పార్టీ నాయకులు సురేంద్ర యాదవ్, నీలం సంతోష్ తదితరులు ప్రచారం నిర్వహించారు.

# దీపమే దైవం!-గోపరాజు

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః దీపమే దైవతత్త్వమని తెలుగు రాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోపరాజు రవి అన్నారు. తెలుగు సంప్రదాయాల్లో ప్రతి పద్ధతికి వెనుక ఓ గొప్ప శాస్త్రీయత ఉంటుందని అన్నారుఅజ్ఞానమే చీకటిని పారద్రోలి జ్ఞానమనే వెలుగును , ధనలక్ష్మి మంగళాన్ని అందించేది దీపమేనని అన్నారు . పండుగను ఆరోగ్యవంతంగా ,ఫలప్రదంగా, శాంతియుతంగా జరుపుకోవాలని దీపాల పండుగ వేళ అతిగా బాణసంచా కాల్చి అనారోగ్యం,ప్రమాదాలబారిన పడొద్దని, పర్యావరణానికీ హానిచేసే కాలుష్యాన్ని పెంచవద్దని గోపరాజు రవి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## పత్రికానగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



హైదరాబాద్, మేజర్ న్యూస్: పత్రికానగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం పాత కొత్త మేలు కలయికలతో ఆదివారం అక్టోబర్ 19 వ తేదీన ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా పల్లెమాల సుధాకర్ గారు ప్రధాన కార్యదర్శిగా కె. రమేష్ రెడ్డి గారు, ఉపాధ్యక్షులు గా ఎం. హేమసుందర రావు, సంయుక్త కార్యదర్శులు గా అన్నె నాగేశ్వర రావు, ఎ శివరాం ప్రసాద్, తుమ్మల అమరేంద్ర, కోశాధికారిగా తుమ్మల సుబ్బారావు, ఉప కోశాధికారులుగా ఎ రవికుమార్, వి.రామ కోటయ్య ఎన్నికయ్యారు.అదేవిధంగా సలహాదారులుగా డాక్టర్ బి. చంద్రకాంత రావు, డాక్టర్ ఎం వి కె శివమోహన్, సి హెచ్ ప్రశాంత్ రెడ్డి, నందిగం కృష్ణారావు, టి. మహాదేవ రెడ్డి, కొణిజేటి వేణు ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా పి జీవేంద్ర, ఎ వి నారాయణ, బి వి స్వర్ణ కుమార్ రెడ్డి, ఎం బి రాజేంద్ర ప్రసాద్, కృష్ణారెడ్డి, శ్రీమతి ప్రమీల రాణి, తుమ్మల శ్రీనివాస్, శ్రీమతి బి పల్లవి, ఇ. శ్రీకాంత్ రెడ్డి, ఆర్ శేషాద్రి, కె సురేష్ బాబు, డి ఆంజనేయులు, సామి రెడ్డి, మురళి కృష్ణ, ఇ రవీందర్ ఎన్నికయ్యారు. పత్రికా నగర్ లో ఈ మధ్య చేసిన అభివృద్ధి పనుల గురుంచి అధ్యక్ష కార్యదర్శులు వివరించారు.అదే విధంగా పలు సమస్యలపై సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను కూడా పరిగణన లోకి తీసుకుని నూతన కార్యవర్గం కార్యాచరణ చేపట్టాలని సభ్యులు అభిప్రాయపడ్డారు.కోశాధికారిగా ఉన్న రవి కుమార్, రామ కోటయ్య జమా ఖర్చుల వివరాలను సభ్యుల ముందు ఉంచారు.పత్రికానగర్ లో పెద్ద సమస్యగా తయారైనరోడ్లపై నిత్యం పారే డ్రైనేజి, వర్షపు నీరు నిలిచి పోవడం గురుంచి శాశ్వత మైన పరిష్కారం కోసం జి హెచ్ ఎం సి లోని సంబంధిత అధికారులను కలిసి వివరించాలని సమావేశంలో తీర్మానించారు.

# జూబ్లీహిల్స్ బరిలో ఉద్యమకారుల ఫోరం

## 21న నామినేషన్ దాఖలు చేయనున్న ఇందర్ కుమార్

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : అన్ని రాజకీయ పార్టీలకు ఉద్యమకారుల ఆవేదనను తెలియజేయడానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున సీనియర్ ఉద్యమ కారుడు బందెల ఇందర్ కుమార్ ను బరిలో నిలుపుతున్నట్లు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా స్వామి స్పష్టం చేశారు. ఈనెల 21న భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. ఆదివారం బసీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గ్రేటర్ అధ్యక్షుడు గుండు దయానంద్, కన్వీనర్ జగన్ యాదవ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ కొంతం యాదిరెడ్డి, రాష్ట్ర నాయకులు తాడూరి గగన్ కుమార్, వీరస్వామి, విష్ణువర్ధన్, జానకిరెడ్డి, నరేందర్ గౌడ్ లతో కలసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడంలో వైఫల్యం చెందిందని, 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఇంతవరకు అమలుకు నోచుకోలేదని వారు ఆరోపించారు. అన్ని రాజకీయ పార్టీలు తెలంగాన ఉద్యమకారులను పూర్తిగా విస్మరించాయని, ఉద్యమమంలో పాల్గొనని వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్, రాజేందర్, భాను ప్రకాష్ రెడ్డి, నస్రీన్, మాణిక్యం, మోహన్చారి, జగన్ తదితరులు పాల్గొన్నారు



### మల్కిజ్ గూడ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

యాచారం, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 19): యాచారం మండల కేంద్రంలోనిమల్కిజ్ గూడ గ్రామంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం స్థాయిలో వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత నాలుగు రోజులుగా పోటీ పడి గెలుపొందిన జట్లకు ఆదివారం బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి చింతపట్ల జట్టు 20,016, రెండో బహుమతి పిసి తండా 10,016 రూపాయల నగదు బహుమతి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాం రెడ్డి మాట్లాడుతూ... యువతను క్రీడా రంగం లో ప్రోత్సహించడం వల్ల శారీరిక ఆరోగ్యంతో పాటు, తమ నైపుణ్యాన్ని పెంచుకోవడానికి, చెడు మార్గాల వైపు దూరం ఉండడానికి, ఉద్యోగ అవకాశాలు పెంచుకోవడానికి దోహద పడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. మల్కిజ్ గూడలో టోర్నమెంట్ నిర్వహించిన, సహకరించిన అందరిని ఆయన అభినందించారు. మొదటి బహుమతి ప్రకటించిన మల్కిజ్ గూడ మాజీ ఉపసర్పంచ్ లింగారెడ్డి, రెండో బహుమతి ప్రకటించిన మాజీ ఎంపీటీసీ దేరంగుల శారద శంకర్ మున్ముందు యువత ను ఇలాగే ప్రోత్సహించి, వారి అభివృద్ధిలో, గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మల్లేష్, బోడ అబ్బయ్య, గౌరవరం వెంకటరెడ్డి, వరికుప్పల సుధాకర్,గుండెల్లి రాజశేఖర్, శంకర్, గడల జంగయ్య, రాఘవేందర్,మహేష్, కార్యక్రమ ఆర్గనైజర్లు మధు, సతీష్,గౌతమ్, సిద్దు, యువకుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### అకస్మాత్తుగా వ్యక్తి మృతి ఆర్థిక సహాయం

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19): మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన దరువుల అంజయ్య(48), అనే వ్యక్తి ఆదివారం ఉదయం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గత కొన్ని రోజుల క్రితం కొబ్బరి చెట్టు పైనుంచి కిందపడి నడుము, కాలుకు భలమైన గాయాలు కావడం జరిగింది.









# నాణ్యత, నమ్మకంతోనే మంచి వ్యాపారం

● యువత స్వయం ఉపాదితో ఉన్నతులుగా ఎదగాలి ● కాకా రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో జిట్టా రాజశేఖర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో ఉన్నతులుగా ఎదగాలని ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు జిట్టా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నాణ్యత,నమ్మకంతో మంచి వ్యాపారం సాగుతుందని ఆ విధంగా యువత వ్యాపార రంగంలో మంచి సేవలు అందించాలని సూచించారు. వనస్థలిపురం నూతనంగా ఏర్పాటు చేసిన కాకా రెస్టారెంట్‌ను బిఆర్ఎస్ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డితో కలిసి జిట్టా రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. వినియోగదారులకు శుచి,శుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహార పదార్థాలను అందించి మన్ననలు పొందాలని ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు సాయి, శివలకు రఘువీర్‌రెడ్డి తెలిపారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం చేస్తున్న :రావుల కోళ్ల నాగరాజ్



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత నీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోల్ల నాగరాజ్.

# న్యూ మధురాపురి కాలనీలో నూతన కార్యవర్గం ఎన్నిక

- "కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. చిగిరింత పారిజాత నరసింహారెడ్డి"   - "న్యూ మధురాపురి కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీ"



బాలాపూర్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 19):బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని న్యూ మధురాపురి కాలనీలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాలనీలో ఉన్నా సమస్యల పరిష్కారానికి తాను తన వంతు కృషి చేస్తానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హామీ ఇచ్చారు.

ఆదివారం నాడు కాలనీకి ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు పారిజాత నరసింహారెడ్డిని కలిసి, కాలనీలో ఎదురవుతున్న ట్రంక్ లైన్, ప్యాచ్ వర్క్ వంటి ముఖ్య సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది.అదేవిధంగా కాలనీ అసోసియేషన్ తరపున పారిజాత నరసింహారెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కాలనీ ప్రజల సమస్యలు నా దృష్టికి వస్తే, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తాను. అభివృద్ధి పనుల కోసం మీతో కలిసి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పెరుమాళ్ళ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. పారిజాత నరసింహారెడ్డి హామీతో కాలనీ వాసుల్లో విశ్వాసం పెరిగిందని, త్వరలో సమస్యల పరిష్కారం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మంత్రిని కలిసిన మద్దెల శ్రీనివాస్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19)ః యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డ వివేక్ వెంకటస్వామిని మర్యాద పూర్వకంగా కలిసి దిపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దిపావళి పండుగను ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని మంత్రి సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా పని చేయాలని పిలుపునిచ్చారు. మంత్రిని కలిసిన వారిలో సమత సైనిక్‌దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాల రవీందర్‌బౌధ నాగ, జిల్లా అధ్యక్షులు మాచన్‌పల్లి రామస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# బీసీల హక్కులకోసం గల్లీలో కాదు డిల్లీలో పోరాటం చెయ్యాలి...!

-బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే బి జే పి పార్టీ ఎం పి లు, ఎమ్మెల్యేలు రాజీనామా లు చేయండి...? - బిసిల హక్కుల కోసం డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బి సి ల గళం వినిపించాలి.. - ఏఐఎస్ఎఫ్. జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్: 19): గతంలో స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ అంటే పోరాటాల గడ్డ అని నిరూపించే సమయం ఆసన్నమైందని ఆకాష్ నాయక్ అన్నారు. అప్పుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలలో తమ తమ పదవులకు రాజీనామా లు చేయండి. తెలంగాణ గౌరవం కోసం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 8 మంది ఎం పి లు కలసి బి సి రిజర్వేషన్ల బిల్లు ను చట్టసభల్లో అమలు ఐయేవిధంగా బి జే పి ఎం పి లు, రాజ్యసభ సభ్యులు బలంగా తమ గళం విప్పి బి సి బిల్లు ఆమోదం పొందేవరకు పట్టు పట్టాలని ఆయన అన్నారు. బీ సీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేవ రకు కేంద్రము పై ఒత్తిడి పెంచాలని ఆయన కోరారు. లేదా అనాడు స్వరాష్ట్ర సాధన కోసం అందరూ ప్రజా ప్రతినిధులు రాజీనామాలు చేసి తమతమ నిబద్ధతను నిరూపించుకోవాలని ఆకాష్ నాయక్ తెలిపారు. ఇ టు కాంగ్రెస్, అటు బి జే పి పార్టీ లు కేవలం నాటకాలతో, డ్రామాల తో అమాయక బి సి లను మోసం చేసేందుకు ప్రయత్ని స్తున్నరని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కల్లబొల్లి మాటలు అపి బి సి లకు న్యాయం చేయాలని చేయాలని ఉంటే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు ఉద్యమాలు చేసి బిసిల హక్కుల కోసం గలమెత్తలని ఆయన అన్నారు. ప్రస్తుతం గల్లీలో కాదు డిల్లీలో బి సి ల హక్కుల కోసం ధర్నాలు రాస్తా రోకోలు నిర్వహించా లని ఆయన సూచించారు. ఇప్పటికీ బి సి నాయకులు డిల్లీలో పోరాటం చేయడానికి రంగములోకి రావాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు.



# మంచిరేవుల నుండి శబరిమలకు పాద యాత్ర చేస్తున్న అయ్యప్ప స్వాములు



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల నుండి శబరిమల అయ్యప్ప దేవాలయానికి పాదయాత్ర చేస్తూ బయలుదేరినఆనందు,సాయి , మధు ,రాము , శేఖర్ స్వామి, శివ. స్వాములు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

– కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్19): అనుకోని విధంగా ఆపదలకు గురై ఆధునిక వైద్యంకు దూరమయ్యే పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమాన్ని కాంక్షించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వసతులు కల్పించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చులు మంజూరుచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి కి చెందిన మెండె రాజుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన 32వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, గ్రామస్థులతో కలిసి మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది మంది పేదలకు ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, బాధిత కుటుంబీకులు పాల్గొన్నారు.

# నవీన్ అన్నలాంటి నాయకుడు మాకు రావాలి

## – మంగళ హారతులు పడుతూ ఘన స్వాగతం.. – బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్‌లో చేరిక





ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. ఎలాంటి స్వార్థం లేకుండా గత 30 యేండ్లుగా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటు మీకు అండగా నేనున్నానని ప్రజలకు ధైర్యాన్ని కల్పిస్తున్న నవీన్ యాదవ్ లాంటి నాయకులు మాకు రావాలని మహిళలు, యువకులు ముక్తకంఠంతో ఆయనకు మద్దత్తు తెలిపారు. డివిజన్ పరిధిలోని జనప్రియ, వాసవి బృందావన్ అపార్ట్‌మెంట్స్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగ మహిళలు, యువతీయువకులు సాంప్రదాయమైన తమల బాజాలతో మంగళహారతులు ఇస్తు నవీన్ యాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వారు ఎదుర్కుంటున్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నవీన్ యాదవ్ వాకబు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో ప్రతిపక్ష పార్టీ నేతలతో పాటు అధిక శాతం పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారు. నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలని అలాగే ప్రజలకు ఉన్న మౌలిక వసుతల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ 150 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. రానున్న రోజులలో మనకు ఎలాంటి కష్టాలు ఉండవని స్పష్టం చేస్తు ప్రజలకు సేవ చేయాలన్న తలంపుతో రాజకీయాలకు వచ్చాను. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటు మీ కుటుంబ సభ్యునిగా భావించి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని నవీన్ యాదవ్ అపార్ట్‌మెంట్ వాసులను విజ్ఞప్తి చేశారు. అంతకుముందు వెంగళరావునగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జల బాలకృష్ణ , అనిల్ ఆ పార్టీ పదిమంది కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నవీన్ యాదవ్ చేతుల మీదుగా వారికి కండువా వేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మెన్, డివిజన్ ఇన్‌చార్జ్ అమిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి గౌడ్, ఖాజ, సురేష్ గౌడ్, సుమో రాజు తదితరులు పాల్గొన్నారు.

## 15 శాతానికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పెంచాలి




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : ప్రస్తుతం అమలు చేస్తున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 15 శాతానికి పెంచాలని తెలంగాణ ఓసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి కోరారు. రిజర్వేషన్లను పటిష్టంగా అమలు చేయడానికి ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో నిర్వహించిన తెలంగాణ ఓసీ సంక్షేమ సంఘం దశాబ్ది ఉత్సవాలలో సంఘం ప్రధాన కార్యదర్శి కాచం సత్యనారాయణ గుప్తా ఈ సందర్భంగా మాట్లాడుతూ. బీసీల 42శాతం రిజర్వేషన్లను అడ్డుకున్నారని, ఓసీలను ద్రోహులుగా చూస్తున్నారని, రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లు కల్పిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని బీసీ ఎస్సీ, ఎస్టీలకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులాల మధ్య చిచ్చుపెడుతుందని, సీఎం రేవంత్ రెడ్డి ఓసీల ఓట్లతో అధికారంలోకి వచ్చారని, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ కార్పొరేషన్ల హామీని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. విదేశీ విద్యానిధి పథకాన్ని అగ్రవర్ణ పేదలకు అమలు చేసి రూ.10 లక్షలు ఎలాంటి షరతులు లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు భూపతి శర్మ, పవన్ కుమార్, తిరుపతి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, మాధవరెడ్డి, రవికుమార్ గుప్తా, దయాకర్ రెడ్డి, జగన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# 'శ్రవణ్ మిత్ర మండలి' ఆధ్వర్యంలో దీపావళి గిఫ్ట్ పంపిణీ

## దీపావళి పండుగను ఘనంగా జరుపుకోవాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ఆకాంక్షించారు. ఆదివారం "శ్రవణ్ మిత్ర మండలి" ఆధ్వర్యంలో శివపురి లోని తన కార్యాలయంలో కార్పొరేటర్ దీపావళి టపాసులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ దీపావళి పండుగ అంటే చిన్నారులకు చాలా ఇష్టమ న్నారు. ఈ పండుగ సందర్భంగా మిత్రులతో కలిసి బాణా సంచాకాల్చడం, పతంగులు ఎగర వేయడానికి ఎంతో ఉత్సాహం చూపిస్తారన్నారు. అయితే బాణా సంచా కాల్చే సమయంలో చిన్నారులను, పెద్దవాళ్ళ ఓ కంట కనిపెడుతుండాలన్నారు. పిల్లలందరూ బాగా చదువుకోవాలని, దీపావళి పండుగను బాగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించా రు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ 20 మంది చిన్నారులకు దీపావళి సామాగ్రి గిఫ్ట్ ప్యాక్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నారబోయిన మహేష్



ముదిరాజ్, నందుయాదవ్, వేణు గోపాల్ యాదవ్, పుల్లారావు, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## టిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థుల స్వర్ణోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: 1975లో పట్టభద్రులైన హైదరాబాద్‌లోని అబిడ్స్‌లోని చిరాగ్ అలీ లేన్‌లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు ఆదివారం తమ స్వర్ణోత్సవ పునఃకలయికను జరుపుకున్నారు. భారతదేశం, ఇంగ్లాండ్, అమెరికా, కెనడా యూరప్‌లోని వివిధ ప్రాంతాల నుండి నలభై మంది విద్యార్థులు తమ పాత పాఠశాలలో 50 సంవత్సరాల తర్వాత తిరిగి కలుసుకున్నారు. వారి పాత పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారి పాఠశాల యూనిఫాంలో ధరించి, వారు తమ పాత తరగతి గదిలో, వారి మునుపటి ప్రదేశాలలో కూర్చుని, పాఠశాల క్యాంటీన్ నుండి వారికి ఇష్టమైన స్నాక్స్ తింటూ తమ తరగతి గది వాతావరణాన్ని తిరిగి సృష్టించారు. యాభై సంవత్సరాల క్రితం వారికి బోధించిన వారి ఇద్దరు ఉపాధ్యాయులు,మేరీ జోసెఫిన్,ఎస్. నర్సింలును భావోద్వేగ సంభాషణల మధ్య సత్కరించారు. పాఠశాల ఆవరణలో ఒక చెట్టును నాటారు. ఐదు దశాబ్దాల క్రితం వారు ఎలా ఆడారో అదే విధంగా విద్యార్థులు కబడ్డీ మ్యాచ్ ఆడారు. 1975 తరగతి లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ అబిడ్స్ వారి పాత ఉపాధ్యాయులతో ఒకే తరగతిలో కూర్చున్నారు

## కారెక్కిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. రహ్మత్‌నగర్ డివిజన్ శ్రీరాంనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు వంద మందితో కలిసి చాంద్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో గులాబీ కండువా వేసుకొని ఆ పార్టీలో చేరారు. అనంతరం చాంద్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపాయి. రానున్న రోజులు ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ నేత మన నాయకునిగా ఉంటే నియోజకవర్గానికి, ప్రజలకు మేలు జరుగుతుందన్న నమ్మకంతో మేమంతా బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహమ్మద్ షఫి తదితరులు పాల్గొన్నారు.

## యూసఫ్ గూడలో బీజేపీ కార్యాలయం ప్రారంభం



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యూసఫ్ గూడ లో బీజేపీ కార్యాలయం జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం సాయంత్రం యూసుఫ్ గూడ డివిజన్ లక్ష్మి నరసింహ నగర్ లో బీజేపీ కార్యాలయం ప్రారంభించారు. లంకల దీపక్ రెడ్డి నిబట్టధిక అత్యధిక మెజారిటీ గెలిపించారని అధికా సంఖ్యలో పాల్గొన్న మహిళలు, యువత పేర్కొన్నారు.





జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆత్మీయంగా పలకరించారు. సదర్ సమ్మేళనంలో పాల్గొన్న సందర్భంలో నవీన్ యాదవ్ పలకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..."గెలుపు నీదే" అని భరోసా ఇచ్చారు. **జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్**




# నకిలీ మద్యం వ్యాపారంలో నిండా మునిగిన చంద్రబాబు సర్కార్

**వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ విమర్శ.**

సోమాజిగూడ/ మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో నీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యం లోని కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం వ్యాపారం లో నిండా మునిగిపోయింది అని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ విమర్శ తీవ్ర ఆరోపణలు చేశారు . శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు."ఫేక్ ప్రభుత్వం.. ఫేక్ బాబు.. ఫేక్ లోకేష్ %–% ఇవే నేటి టీడీపీ పాలన ముఖచిత్రం గా ఉందన్నారు. కట్టు కథలు, పచ్చి అబద్ధాలు చెప్పడమే వీరి నిత్య కృత్యం గా తయారైందన్నారు. బాబు చేసిన కల్తీ మద్యం వ్యాపారం పాపాలను వైఎస్సార్సీపీపై మోపే ప్రయత్నం చేస్తున్నారనీ తీవ్రంగా స్పందించారు. ఎన్నికల ప్రచారం కోసం చేసే ఐవిఆర్ఎస్ కాల్స్‌ను కూడా నకిలీ మద్యం ప్రచారం కోసం వాడుతున్నారు," అని ఆయన విమర్శించారు.జోగి రమేష్ చంద్రబాబు ప్రభుత్వం నీ ప్రశ్నిస్తూ ఽ "నకిలీ మద్యం ఎక్కడ తయారయింది? ఎక్కడికి సరఫరా అయింది? ఎందుకు విచారణ చేయడం లేదు?" అన్నారు. "డైవర్షన్ కోసం చంద్రబాబు ప్రభుత్వం తమ పై అసత్య విమర్శలు చేస్తోందన్నారు. అద్దేపల్లి జనార్ధన్‌కు రెడ్ కార్పెట్ వేసింది టీడీపీ ప్రభుత్వమే. ఇప్పుడు ఆయనతో కుమ్మక్కయి డ్రామాలు ఆడుతున్నారు," అని ఆరోపించారు.అలాగే, "ఏ విచారణకైనా సిద్ధమే, కానీ ప్రభుత్వం స్పందించడంలేదు. జైలుకు పంపించి రాక్షసానందం పొందడం బాబుకు అలవాటు. దమ్ముంటే నాకు లై డిటెక్టర్ టెస్ట్ చేయండి. ప్రభుత్వం ఎక్కడికి రమ్మన్నా వస్తా," అని జోగి రమేష్ సవాలు విసిరారు.చివరగా ఆయన మాట్లాడుతూ ఽ "ఏపీలో మంచినీటి కుళాయిల కన్నా బెల్ట్ షాపులే ఎక్కువ. నారా వారి 'సారా పాలన'ను డోర్ డెలివరీ చేస్తున్నారు. ప్రజల జీవితాలను నాశనం చేస్తున్న ఈ పాలనపై ప్రజలు సమాధానం చెబుతారు," అని హెచ్చరించారు.












# 23న 'కొప్పరపు' పాటల విభావరి!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీనటరాజ గాన కళావేదిక ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి ఈనెల 23న గురువారం సా.4గం.లకు త్యాగరాయగానసభలో నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు కొప్పరపు వెంకట రావు ఓ ప్రకటనలో తెలిపారు.మనిషి మారలేదు ఆతని కాంక్ష తీరలేదు–అనే శీర్షికన ఈ పాటల వేడుక ఉంటుంది.డా.మల్లెపూల వెంకటర మణ, శేషసాయి,చంద్రశేఖర్,వంశీకృష్ణ, పసునూరి శ్రీనివాస్,గానసభ అధ్యక్షులు కళావీఎస్ జనార్ధనమూర్తి అతిథులుగా హాజరవుతున్నారు. 16మంది గాయనీ గాయకులతో పాటు గాయకుడు ,సంస్థ అధ్యక్షుడు కొప్పరపు పాటలను ఆలపిస్తారు. శివరావు, సుబ్బిరెడ్డి ,జవహర్‌డోల, శారద,అనురాధ, సోనిప్రియ, అనిత, రేణుక, భువన రాధారాణి–పాటలను ఆలపిస్తారు. ఈమేరకు కొప్పరపు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# బీసీలపై సీఎం ది సవతి తల్లి ప్రేమ



హయత్ నగర్, మేజర్ న్యూస్: రాష్ట్రంలోనే బీసీలపై సీఎం రేవంత్ రెడ్డి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువ నాయకుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్ ఆరోపించారు. శనివారం బంద్ ఫర్ జస్టిస్ పేరుతో తీపి రంగాలకు బంద్ పిలుపుమేరకు హయత్ నగర్ లోని విజయవాడ హైవే పై ధర్నా చేపట్టారు. వారిని హయత్ నగర్ పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 42 శాతం రిజర్వేషన్లకు సాధించుకునేందుకు బీసీ లందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొమ్ముల ప్రవీణ్, కిరణ్ ముదిరాజ్, పాకాల నరసింహ, ఖమ్మంపాటి రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన









హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గ కేంద్రంలోని చంద్రపురి కాలనీ రోడ్ నెంబర్ 5 లోని మాధవాస్ న్యూరో క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ హేమంత్ కల్వకుంట్ల ఆధ్వర్యంలో ఉచిత నరాల పరీక్ష, షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ జయవీర్, రాకేష్, నాగరాజు, నరేందర్, విగ్నేష్, రాఘువ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ వాటర్ డ్రైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్







హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సురాబాద్ డివిజన్ బెతస్తకాలని, మనసులో అది చిన్న చెరువు పరిసర ప్రాంతాల్లో రూ. 53 లక్షలతో నిర్మిస్తున్న స్మార్ట్ వాటర్ డ్రైన్ లైన్ పనులను ఆదివారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. సుదీర్ఘ ప్రణాళికతో వర్షపు నీరు చిన్న చెరువులోకి చేరేలా శాశ్వత పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు నీటి సంక్షోభం లేకుండా ప్రాంతీయ అభివృద్ధికి కీలక మలుపుగా మారుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పరిసర కాలనీల వాసులు నాంపల్లి కృష్ణ, పృథ్వీరాజ్, ప్రవీణ్ రెడ్డి, సుధాకర్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేను వేసే ప్రతి అడుగు నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసమే : నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్ మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ ఆదివారం అధికారికంగా కాంగ్రెస్ పార్టీ తరఫున బి -ఫారం ను రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో యువ నాయకుడు నవీన్ యాదవ్ గారి విజయమే ప్రజల విజయంగా నిలుస్తుందన్నారు నవీన్ యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఆశయాలు..విలువలు నాయకుల ఆశీస్సులు, ముఖ్యంగా జూబ్లీహిల్స్ ప్రజల విశ్వాసం నాకు ప్రేరణ.. నేను వేసే ప్రతి అడుగు నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసమే ఉంటుందని ఈ సంద ర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దీపాలు వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: దీపావళి వేడుకల్లో పటాకులు వేయించే సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ సూచిం చారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ కాల్చేవారు జాగ్రత్తలు పాటిస్తూ, దూరంగా ఉండి పటాకులను కాల్చా లన్నారు. చిన్నపిల్లలు కళ్లద్దాలు ధరించి, పెద్దల సమక్షంలో పటాకులు పేల్చాలని సూచించారు.

# ఎమ్మార్వోలని మార్చి కొత్తవారిని నియమిచ్చినందుకు జిల్లా కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలిపిన ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో ముగ్గురు ఎమ్మార్వోలని మార్చి కొత్తవారిని వేసినందుకు ఆదివారం ఆకుల సతీష్ జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు. పాత ఎమ్మార్వోలు ముఖ్యంగా దుండిగల్ ఎంఆర్‌ఓపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో పలుమార్లు బాచుపల్లి దుండిగల్ ఎంఆర్‌ఓల్ని మార్చాలని ఫిర్యాదు ధర్నాలు చేసిన ఎట్టకేలకు వారిని మార్చడం పై హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి ఇద్దరు డిప్యూటీ కమిషనర్లు వచ్చి కూడా దాదాపు మూడు సంవత్సరాలు కావడమే కాకుండా పలు ఆరోపణలు ఉన్నందున వీరిని కూడా మార్చాలని కోరారు. దుండిగల్, నిజాంపేట కమిషనర్ ల పరిపాలనలో అనేక ఆరోపణలు ఉన్నందున వీరుని కూడా మార్చాలని ఆకుల సతీష్ టీం డిమాండ్ చేశారు.

## చందానగర్ డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు

చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతికి దీపావళి పండుగ ప్రతిబింబంగా నిలుస్తుందన్నారు. ఈ పండుగను ప్రజలందరూ జాతి, కుల, మత, వర్గ విభేదాలు లేకుండా జరుపుకుంటారన్నారు. నరకాసురుడనే రాక్షసుడి బారి నుంచి ప్రజలకు విముక్తి కలిగిందని, వారి జీవితాల్లో వెలుగులు నిండాయని, దానికి సూచకంగా ప్రజలందరూ దీపావళిని జరుపుకుంటారని తెలిపారు. ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. దీపావళి పండుగను ప్రజలు జాగ్రత్తలను పాటిస్తూ జరుపుకోవాలని సూచించారు.



**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM V ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI DISTRICT AT LIB. NAGAR**
**O. 8. No. 1172 OF 2025**

**Between:**
Sri Godella Anitha and another
**...Plaintiffs**

**AND**
The District Collector, Medchal-Malkajgiri District and Others
**...Defendants**

**To**
**All Concerned**
**... Defendant No. 4**

**PUBLIC NOTICE**

Please take notice that above name plaintiffs have filed the suit against the defendants to declare the Plaintiffs as Legal heirs of the Deceased, Late Sri Godella Kumar G. Kumar Swamy and the same is posted on 24.10.2025 for your appearance, you are hereby directed to appear before the Hon'ble Court on 24.10.2025 at 10:30 am. either in person or through an advocate, failing which the matter will be decided as per law in your absence.

**(BY ORDER OF THE COURT)**

M/s. **K. Ravikanth**
Advocates
#42-819,
Opp: HDFC Bank,
Main Road, Moula-Ali,
Hyderabad







## ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి సి.పి. జోషిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీకి సంబంధించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం సందర్భంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మరియు సికింద్రాబాద్ జిల్లా అధ్యక్ష పదవి నియామక ఇంచార్జ్ సి.పి. జోషిని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సాయిబాబా నాగులూరి శనివారం రోజున గాంధీభ వన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కొరకు తన ప్రొఫైల్‌ను సమర్పించారు. జిల్లా కాంగ్రెస్ కార్యకలాపాలు, పార్టీ జయాపజయాలు, ప్రభుత్వ పనితీరు మరియు క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలపరచడంపై ఇద్దరూ విస్తృతంగా చర్చించారు. సి.పి. జోషి సికింద్రాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమవంతు సహకారం అందిస్తామని, పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. పార్టీని బలపరచడంలో సాయిబాబా నాగులూరి కృషిని సి.పి. జోషి అభినందించారు.









## హైదరాబాద్‌లో 'అన్నపూర్ణే సధాపూర్ణే' - బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌ను ప్రారంభించిన సి.బి. ఎన్ ఫోరమ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సి.బి. ఎన్ ఫోరమ్ ఆధ్వర్యంలో, ఎన్ .టి.అర్ ట్రస్ట్ సహకారంతో 'అన్నపూర్ణే సధాపూర్ణే' బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ను నిజాంపేట్ లోని వెంకట సాయి ఎంక్లేవ్, వినాయక మండపంలో ఆదివారం నాడు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాన్ని లిఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ అదుసుమిల్లి శ్రీనివాసరావు , రాజకీయ విశ్లేషకులు, రాజేష్ అప్పాసాని, అంకమ్మ చౌదరి ముప్పా, తెలంగాణ కేటరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు, వసిష్ఠ శ్రీ లక్ష్మీ ,ఎం.డి గుమ్మడి కల్యాణ్ తదితర ప్రముఖుల సమక్షంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా సి .బి. ఎన్ ఫోరమ్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు జెనెక్స్ అమర్ మాట్లాడుతూ %-% "ప్రతి ధాన్యాన్ని ఓ రైతు కథ చెబుతుంది %-% అది వారి చెమట, త్యాగం, ఆశల సంకేతం. అన్నం అనేది భూదేవి ఇచ్చిన పవిత్రమైన వరం. అందుకే మేము 'అన్నపూర్ణే సధాపూర్ణే' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. వివిధ ఈవెంట్‌ల నుంచి మిగిలిన ఆహారాన్ని సేకరించి, ఆహారం అవసరమున్నవారికి అందించడమే మా లక్ష్యం." అని తెలిపారు.దీంతో పాటు కమ్యూనిటీ రక్తదాన కార్యక్రమాన్ని కూడా ప్రారంభించినట్టు తెలిపారు. "ఒకచోట అన్నం వృథా అవుతుంటే, ఇంకోచోట ప్రాణాల కోసం ఓ బొట్టు రక్తానికి ఎదురు చూస్తున్నవారు ఉన్నారు. అందుకే తాము రక్తదాన డ్రైవ్‌ను కూడా ప్రారంభించాం." అని జెనెక్స్ అమర్ వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా సామాజిక బాధ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకొని, సి.బి. ఎన్. ఫోరమ్ నిస్వార్థంగా సేవలందిస్తోందన్నారు.శ్రీ శ్రీ హొలిస్టిక్ హాస్పిటల్స్‌కు ప్రసూతి నిపుణురాలు డాక్టర్ అలూరి విజయలక్ష్మి, సిబియన్ ఫోరం వైస్ ప్రెసిండెంట్ శారద, జనరల్ సెక్రటరీ యడ్లపాటి రమేష్, కోశాధికారి దేవరకొండ ఆనంద్, మీడియా ప్రముఖులు టివి మూర్తి, సాంబశివరావు, ఏబియన్ వేంకట క్రిష్ణ , తెలుగువన్ యం.డి కంఠమనేని రవిశంకర్ తదితరులు ఉన్నారు.












# ఆపదలో ఆపన్నహస్తంలా ఆదుకుంటున్న సీఎం సహాయ నిధి

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆపదలో ఆపన్నహస్తంలా సీఎం సహాయ నిధి నిరుపేదలను ఆదుకుంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మల్లుల చంద్ర శేఖర్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా మరింత వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక స్థోమత లేకపోవడంతో మాజీ ఎమ్మెల్యేని కలిసారు. చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్ష యాభైవేల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేపించడం జరిగింది. మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఆదివారం కూన శ్రీశైలం గౌడ్ లబ్ధిదారునికి పంపిణీ చేశారు. అనంతరం లబ్దిదారుడు రాష్ట్ర ముఖ్యమంత్రి, కూన శ్రీశైలం గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, గుబ్బల రమణ, పాటిల్, సతీష్, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రవిశేఖర్‌రెడ్డికి ఉప ఎన్నికల్లో బాధ్యతలు





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఏఐసిసి కెకెసి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డికి ముఖ్యమైన బాధ్యతలను అప్పగించాలని పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్‌కు సూచించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఏఐసిసి కెకెసి ప్రతినిధి లక్ష్మణ్‌తో చైర్మన్ డాక్టర్ ఉదిత్‌రాజ్ ఈ మేరకు ఒక లెటర్‌ను పిసిసి అధ్యక్షునికి పంపారు. ఉప ఎన్నికలలో బాద్యత తీసుకుని శక్తి వంచన లేకుండా కృషి చేసి గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలని ఈ సందర్భంముగా డాక్టర్ రవి శేఖర్‌రెడ్డిని మహేష్ కుమార్ గౌడ్ కోరారు. కాంగ్రెస్ పార్టీ నాపై ఉంచిన బాధ్యతను వమ్ము చెయ్యకుండా అబ్యర్థి గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భముగా డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి అన్నారు.

# దుష్ట శిక్షణ, శిష్ఠ రక్షణకు ప్రతీక దీపావళి

- జగత్తిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి
- ప్రతి ఇంటా ఆనంద దివ్వెలు వెలగాలి
- ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్,మేజర్ న్యూస్: దీపావళి పండుగ దుష్ట శిక్షణకు, శిష్ఠ రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు పేర్కొన్నారు .నరకాసురుని ఆగడాలను భరించలేక దేవతలు శ్రీకృష్ణ సత్యభామలను ఆశ్రయిం చగా, సత్యభామ సమేతంగా శ్రీకృష్ణుల వారు ఆశ్వయుజ చతుర్థి నాడు యుద్ధంలో నరకాసురుని వధించి లోకానికి వెలుగులు నింపారన్నారు. నరకాసురుని అంతమొందించిన చతుర్థశిని నరకచతుర్దశి గా సంతోషంగా ప్రజలు జరుపుకుంటా రన్నారు.జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయానికి ప్రతిరూపం దీపావళి అని అన్నారు. జగత్తును జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళిగా దీపావళి నిలుస్తోందన్నారు. ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఇది అని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని, అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞాన దీప్తులు వెలగాలని ఆయన ఆకాంక్షిం చారు.ఈ సందర్భంగా ఉప్పల్ ప్రజలందరికీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు హృదయపూర్వకంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృ తికి దీపావళి పండుగ ప్రతిబింబంగా నిలుస్తుం దన్నారు. ఈ పండుగను ప్రజలందరూ జాతి, కుల, మత, వర్గ విభేదాలు లేకుండా జరుపుకుం టార న్నారు.ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. దీపావళి పండుగను ప్రజలు జాగ్రత్తలను పాటిస్తూ జరుపుకోవాలని సూచించారు.

# దీపావళి శుభాకాంక్షలు

### తెలిపిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ :దీపావళి పండుగ పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి డివిజన్ ప్రజలకు,బీజేపీ నాయకులకు, కార్యకర్త లకు,మిత్రులకు ,శ్రేయభిలాషులకు ,అధికారులకు ,అనాధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.భారతీయ సంస్కృతికి దీపావళి పండుగ ప్రతిబింబంగా నిలుస్తుందన్నారు. ఈ పండుగను ప్రజలందరూ జాతి, కుల, మత, వర్గ విభేదాలు లేకుండా జరుపుకుంటారన్నారు.ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. దీపావళి పండుగను ప్రజలు జాగ్రత్తలను పాటిస్తూ జరుపుకోవాలని సూచించారు.

## తెలుగు ప్రజలందరి జీవితాల్లో ఆనందాల వెలుగులు నింపాలి

### పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : దీపావళి పండుగ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరి జీవితాల్లో దీపావళి కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయంగా, చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటా ఆనందాల సిరులు కురిపించాలని విప్ గాంధీ అన్నారు.తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలని ఆకాంక్షించారు.

## మియాపూర్ డివిజన్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ డివిజన్ ప్రజలకు ప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు, ఆత్మీయు లకు, మిత్రులకు ,శ్రేయోభిలాషులకు ,అధికారులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి గెలుపునకు దీపావళి ప్రతీకగా నిలుస్తోంది. శాంతికి, మత సామరస్యానికి, సమసమాజ నిర్మాణానికి దీపావళి ఆదర్శం.ప్రజలందరూ సుఖ సంతోషాలతో దీపావళి జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



పర్వత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల దుర్గా మల్లేశ్వరి దేవాలయంలో దసరా శ్రీ దేవి శరన్నవరాత్రులు వైభవంగా జరిగిన సందర్భంగా కేపీహెచ్‌బి ఫోర్త్ ఫేస్‌లోని శ్రీ పెద్దమ్మ దేవాలయం దగ్గర పర్వత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు అమ్మవారికి మేకపోతులతో చేసిన ప్రత్యేక పూజలో పాల్గొనాలని ఆహ్వానించిన సందర్భంగా హాజరైన టిపిసిసి ఉపాధ్యక్షులు మరియు కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులుతో పాటు తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, మొయినుద్దీన్, సుంకన్న, శివ చౌదరి, సప్పిడి భాస్కర్, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**– అల్లాపూర్, మేజర్‌న్యూస్**

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా

### అన్ని విధాలుగా ఆదుకుంటాం : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) : ఐరన్ ఇంజక్షన్ వికటించి మృతి చెందిన మహిళా కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం లింగంపల్లి గ్రామానికి చెందిన మృతురాలి కుటుంబ సభ్యులు స్థానిక నాయకులతో వెళ్లి ఎమ్మెల్యేను కలిసి న్యాయం చేయాలని కోరగా, స్పందించిన ఎమ్మెల్యే ఏడు నెలల గర్భిణి మానస మృతి చెందడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి రూ. 10 లక్షలు ఆర్థిక సాయాన్ని, ఇందిరమ్మ ఇళ్లు, మృతురాలి భర్త మధుకు ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగం కూడా వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ నూతనగంటి సదానందం, కాంగ్రెస్ నాయకులు పగడాల ప్రవీణ్, మంచిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బూర కృష్ణ గౌడ్, పెర్క వినయ్ కుమార్, పంతంగి ప్రశాంత్, పగడాల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# పోలీస్ అమరవీరులకు జోహార్లు








కీ॥శే॥ ఉమేష్ చంద్ర
IPS



కీ॥శే॥ కె.ఎస్.వ్యాస్
IPS



కీ॥శే॥ పరదేశి నాయుడు
IPS

తమ జీవితాలలోని ప్రతీక్షణాన్ని ప్రజల కోసమే వినియోగించి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు భాష్పాంజలి

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (అక్టోబర్ 21)
విధి నిర్వహణలో అమరవీరులైన పోలీస్ వీరులకు ఇదే మా భాష్పాంజలి

## పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ & సిబ్బంది

Ad Space Donated by

Customer Care : 90 99 999 916

Lalithaa®

# లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

www.lalithaajewellery.com

విజయవాడ్ • వైజాగ్ • గోపాలపట్నం • విజయనగరం • అనకాపల్లి • గాజువాక • శ్రీకాకుళం • కాకినాడ • భీమవరం • అమలాపురం • రాజమహేంద్రవరం
గుంటూరు • ఒంగోలు • నరసారావుపేట •అనంతపురం • కర్నూలు • కడప • సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • చిత్తూరు • తిరుపతి • తుని

## హైదరాబాద్




ఏ సర్కిల్,
గ్రీన్ పార్క్ అవెన్యూ,
సుచిత్రా రోడ్.
ఫోన్: 040 - 2703 5555




SBR సౌక్,
రాజీవ్‌గాంధి విగ్రహం
ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్.
ఫోన్: 040 - 6748 6677.




PNR ఎంపైర్,
కళామందిర్ పక్కన,
KPHB మెట్రో స్టేషన్ సమీపం.
ఫోన్: 040 - 2384 2277.




అర్చన కాంప్లెక్స్, కమలా నగర్ రోడ్,
మెట్రో పిల్లర్ 1558 కు ఎదురుగా,
చైతన్యపురి సర్కిల్.
ఫోన్: 040 29334505.




ఇన్ఫినిటి మాల్
ఫోన్: 040 - 29343501

వరంగల్: రాయ్‌పుర, హన్మకొండ మెయిన్‌రోడ్, హన్మకొండ. ఫోన్: 89258 48144 / 45 సికింద్రాబాద్: 3-3-14, కింగ్స్ వే, ఆర్ పి రోడ్. ఫోన్: 8925990417 / 18 ఖమ్మం: వైరా రోడ్ తెలంగాణ. ఫోన్: 89259 90411 / 12. మిర్యాలగూడ: సాగర్ రోడ్, వైష్ణవి హోటల్ ఎదురుగా, నల్గొండ. ఫోన్: 89259 90413 / 14. నిజామాబాద్: ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.

స్వచ్ఛమైన బంగారు నగలు
100% HUID



# హోల్‌సేల్ ధర కన్నా తక్కువ ధర!

## ఎక్కువ డబ్బులు ఆదా చేస్తారు!

దాదాపు 'తరుగు లేదు' అనే విధంగా తక్కువ తరుగుకు విక్రయిస్తున్నాం! అన్నీ HUID ముద్ర కలిగిన నగలు. పెద్ద మొత్తంలో డబ్బులు ఆదా చేస్తారు.

డబ్బులు ఎవరికి ఊరికే రావు!

మా తరుగుతో పోల్చి చూడండి

# సంక్షేమ సభ్యుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

**కె.యం. ప్రతాప్**



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సంక్షేమ సభ్యుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమని, సభ్యులంతా కలిసికట్టుగా ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని కె.యం. ప్రతాప్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, బీరప్ప నగర్ లో, బస్తీ వాసులు నూతన సంక్షేమ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన సంక్షేమ సంఘంవారు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ని కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం వారికి ఆయన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి బాల్రెడ్డి, ఉపాధ్యక్షులు సాహూ, కోశాధికారి మధుసూదన్, సంయుక్త కార్యదర్శి నరేంద్ర, సలహాదారులు కోటేశ్వరరావు, కృష్ణారెడ్డి, లక్ష్మయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌పీ నగర్‌లో ఘనంగా ఉర్సు ఉత్సవం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్‌లో ఆదివారం సాయంత్రం దర్గా హజ్రత్ సయ్యద్ సదర్ హుస్సేనీ ఉర్సు-సందల్" కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని, దైవదర్శనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని మతాలు ప్రేమ, శాంతి, ఐక్యతను భోదిస్తున్నాయన్నారు. ప్రతి మతం సమాజంలో సామరస్య వాతావరణం నెలకొనాలనే సందేశాన్ని ఇస్తుందన్నారు. మల్కాజ్గిరి ప్రాంతం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, జేఏసీ వెంకన్న, ఉపేందర్, మహ్మద్ ఉస్మాన్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, మండలి చిన్నాయాదవ్, నవీన్ యాదవ్, ఉత్సవ నిర్వాహకులు మహమ్మద్ ఇస్మాయి ల్, ఉస్మాన్, ఇబ్రహీం, సత్తార్ భాయ్, మతీన్, మహమ్మద్ మౌలానా, ఇయాస్, ఇమ్రాన్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ యాంటీబయాటిక్ కోర్సులతో చికిత్స

## - కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ సాయికిరణ్



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఫెర్నాండెజ్ హాస్పిటల్ కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ సాయికిరణ్ సహా భారతీయ నియోనాటాలజిస్టుల బృందం (నవజాత శిశు వైద్య నిపుణులు) యుకె ఆధారిత జర్నల్ లాన్సెట్ క్లినికల్ మెడిసిన్‌లో ఒక ముఖ్యమైన అధ్యయనాన్ని ప్రచురిం చిందని తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇది ప్రమాదకరమైన నవజాత శిశువుల ఇన్ఫెక్షన్లకు తక్కువ యాంటీ బయాటిక్ కోర్సులతోనే సాంప్రదాయ దీర్ఘకాల కోర్సుల వలె ప్రభావవంతమైన చికిత్సను అందించవచ్చని చూపిస్తుందన్నారు. యాంటీ బయాటిక్స్ ప్రాణాలను కాపాడుతాయి,కానీ వాటిని తరచుగా వాడటం లేదా చాలా కాలం ఉపయోగించడం వల్ల యాంటీబయాటిక్ నిరోధకత (రెసిస్టాన్స్ ) ఏర్పడుతుంది. ఈ పరిణామంతో ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడం కష్టతరం అవుతుంది. అంతేకాకుండా ప్రమాదకర స్థితిలో నవజాత శిశువులను దుష్ప్రభావాలతో, ఎక్కువ కాలం ఆసుపత్రిలో ఉండటం,అధిక ఖర్చుల భారిన పడేలా చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో అనారోగ్యంతో ఉన్న నవజాత శిశువులు పెద్ద పిల్లలు-పెద్దల కంటే ఎక్కువగా అధిక కాలం యాంటీబయాటిక్‌లను తీసుకోవాల్సి వస్తుంది. అయితే చాలా సందర్భాలలో తక్కువ యాంటీబయాటిక్ కోర్సులు సరిపోతాయని వైద్యులు చాలా కాలంగా భావిస్తున్నారు,కానీ ఇప్పటి వరకు దీనికి బలమైన, విశ్వసనీయమైన ఆధారాలు చాలా పరిమితంగా ఉన్నాయన్నారు. ఈ అధ్యయనం సమయంలో..,తీవ్రమైన నవజాత శిశువుల ఇన్ఫెక్షన్ల కోసం వివిధ యాంటీబయాటిక్ వ్యవధిని పోల్చిన డేటాను పరిశోధకులు క్రమపద్ధతిలో సమీక్షించారు,గణాంకాల పరంగా కలిపారు. "బయోమార్కర్స్" పై ఆధారపడిన వ్యూహాలను కూడా పరిశోధకులు అధ్యయనం చేశారు. ఇది వైద్యులు ఇన్ఫెక్షన్ తగ్గుతోందో లేదో చూడటానికి ,యాంటీబయాటిక్ కోర్సును ఆపేయవచ్చా అని నిర్ణయించుకోవడానికి సహాయపడుతుంది. ఇందులో భాగంగా కొన్ని రక్త పరీక్షలు ఇన్ఫెక్షన్ ఉనికిని సూచిస్తాయన్నారు.

# ఒకే వెహికల్‌పై 57 చలాన్లు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఒకే వెహికల్ పై 57 చాలాన్లు పడిన ఘటన వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రం గూడా పరిధిలోని నిత్యం సాగర్ కాంప్లెక్స్ నుంచి గుర్రం గూడాకు రాంగ్రోట్లో వెళ్తుండడంతో అక్కడ ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరా డైలీ అన్ని సార్లు చలాన్ జనరే ట్ చేసింది. మొత్తం 57 చలాన్లు పెండింగ్లో ఉండడంతో వాటికి సంబంధించిన రూ.58,895 కట్టవలసి రాగా, ఇంత పెద్ద మొత్తంలో చాలాన్లు పెండింగ్లో ఉండడంతో వాహనాన్ని పోలీసులు సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు వివరించారు. రాంగ్ రూట్లో వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని రూల్స్ పాటించాలని పోలీసులు సూచించారు.




# టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం జయప్రకాష్ నగర్ ఇంజనీరింగ్ కాలనీ మిత్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. టిడిపి నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన మహానందిని పార్టీ కండువా కప్పి పార్టీ లోకి నవీన్ యాదవ్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కార్పొరేటర్లు, చైర్మన్లు, .కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉపఎన్నికలలో భాగంగా జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో నవీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో తీసుకెళ్లడమే నా లక్ష్యం. కాంగ్రెస్ పార్టీకి మీ అందరి సహకారం, ఆశీర్వాదం ఎంతో అవసరం. ఈసారి మనందరం కలిసికట్టుగా పార్టీ గెలుపు కోసం కృషి చేద్దాం" అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ రియాజ్, కార్పొరేటర్లు సంగీత శ్రీనివాస్ యాదవ్, సీఎన్ . రెడ్డి, మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, కాలనీ వాసులు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.. తదితరులు.. పాల్గొన్నారు.

# దీపావళి పండుగ శుభాకాంక్షలు

## తెలిపిన కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్‌లు



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్,హఫీజ్ పెట్ డివిజన్ ల ప్రజలకు కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్ లు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయంగా, చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగ, దుష్టశక్తుల పై దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటా ఆనందాల సిరులు కురిపించాలని విప్ గాంధీ అన్నారు. తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని ఆకాంక్షించారు.

# నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్‌లో ధన్వంతరి జయంతి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారత ప్రభుత్వ సంస్థ ఆయుష్ మంత్రిత్వ శాఖ లోని కేంద్రీయ ఆయుర్వేద విజ్ఞాన పరిశోధన పరిషత్తుకు చెందిన నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ గడ్డి అన్నారం హైదరాబాద్‌లో ధన్వంతరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరము ధన్వంతరి జయంతి కార్యక్రమంలో సంస్థ నందు ధన్వంతరి హెూమం, ఆయుర్వేద ఔషధ మొక్కల వితరణ, ఆయుర్వేద పోషకాహార వితరణ, ఆయుర్వేద బ్రోచర్స్ కరపత్రాల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ తరపున ఉసిరి, పిప్పళ్ళు, కుందేటి చెవి, అలోవెరా, నల్లేరు, బ్రహ్మి(సరస్వతి), జలబ్రహ్మి, ఇన్సులిన్, రణపాల, మాచిపత్రి, వాము, మొదలైన ఔషధ మొక్కల వితరణను నేషనల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యునాని మెడిసిన్ ఫర్ స్కిన్ డిజార్డర్స్, హైదరాబాద్ తెలంగాణ మెడిసినల్ ప్లాంట్ బోర్డ్ హైదరాబాద్ ల సహకారంతో నిర్వహించడం జరిగింది. ధన్వంతరి జయంతి కార్యక్రమంలో వెంపటి రాధాకృష్ణ మూర్తి సుమారు 150 పైచిలుకు పత్రాలతోవున్న తెలుగు వైద్య తాలపత్ర గ్రన్థమును సంస్థకు బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సురేష్ జకోటియా, డాక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ బోర్డు కాలనీ వాసులు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, మలక్ పేట, వెంకటాద్రి నగర్ కాలనీ వాసులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది అథిథులతోపాటు సంస్థ ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్ ఛార్జ్ డాక్టర్ గోలి పెంచల ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

# నృత్యప్రియ డాన్స్ అకాడమీ 10వ వార్షికోత్సవం

## భక్తి, నృత్యం, కళల సమ్మేళనం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నృత్యప్రియ డాన్స్ అకాడమీ తన 10వ వార్షికోత్సవాన్ని శనివారం సాయంత్రం భారతీయ విద్యా భవన్‌లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం భక్తి, ఆనందం, కళాత్మకతతో నిండి, గత దశాబ్దంగా శాస్త్రీయ నృత్యాన్ని అభి, వృద్ధి పరచిన అకాడమీ ప్రయాణాన్ని ప్రతిబింబించింది. కృష్ణ భక్తి అనే థీమ్ ఆధారంగా, నృత్యప్రియ విద్యార్థులు మరియు గురువు ప్రదర్శించిన నృత్యాలు శ్రీకృష్ణుని జీవితం నుండి ఎన్నో ఘట్టాలను కథనశైలిలో, నృత్య రూపకాల్లో ఆవిష్కరించాయి. వేదికను సంప్రదాయ అలంకరణలతో, భక్తి శైలితో అలంకరించడంతో ప్రేక్షకులు ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుభూతిలో మునిగిపోయారు. ఈ కార్యక్రమాన్ని నృత్యప్రియ యొక్క సాంస్కృతిక భాగస్వామి ఏ ఎస్ బి ఎల్ సహకారంతో నిర్వహించారు. ఏ ఎస్ బి ఎల్ చీఫ్ అజితేష్ రెడ్డి మరియు నృత్యప్రియ కళా దర్శకురాలు స్వప్న కృష్ణమోహన్ గారు, డా. ఉషా గాయత్రి గారు, మంజుల కొమ్మరాజు, మరియు వాణి రమణ గారు లను సన్మానించి, గురువుల పట్ల కృతజ్ఞతను తెలియజేశారు. ఈ వేడుకకు హాజరైన ప్రేక్షకులు నృత్యప్రియ అకాడమీ శాస్త్రీయ నృత్యాన్ని ప్రోత్సహిస్తూ, యువ కళాకారులను ప్రేరేపిస్తున్న కృషిని ప్రశంసిస్తూ గట్టిగా చప్పట్లు కొట్టి అభినందించారు.

# సామాజిక సేవకులు గద్దె విజయ్‌నేత సేవా కార్యక్రమాలు హర్షణీయం

## దీపావళి కనుకల పంపిణీ కార్యక్రమంలో ఎంపి అప్పలనాయుడు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సమాజ హితం కోరుతు తన వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సామాజిక కార్యకర్త, తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత సేవా కార్యక్రమాలు హర్షణీయమని ఎంపి అప్పలనాయుడు అన్నారు. గత 18 సంవత్సరాలుగా విజయ్‌నేత సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఎంపి సంతోషం వ్యక్తం చేస్తు విజయ్‌నేత లాంటి సామాజిక సేవకులు సమాజానికి ఎంతో అవసరమని, యువత విజయ్‌నేత ను స్ఫూర్తిగా తీసుకొని తమ వంతుగా సేవా కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని వృద్దులు, అనాథలు, పేదల అభ్యున్నతి కోసం యువత సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దీపావళి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపి అప్పలనాయుడును మర్యాద పూర్వకంగా కలిసిన విజయ్‌నేత ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కార్మికులకు ఎంపి చేతుల మీదుగా దీపావళి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర్‌రావు, కిరణ్, వెంకట్, రమేష్, బాష తదితరులు పాల్గొన్నారు.



# తోషిబా నుంచి జపాన్, హైదరాబాద్ ప్లాంట్ల విస్తరణకు రూ.3,232 కోట్ల భారీ పెట్టుబడి

TOSHIBA

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచ విద్యుత్ డిమాండ్‌ను వేగవంతం చేయడానికి స్పందనగా, ప్రముఖ అంతర్జాతీయ ఎలక్ట్రికల్ సంస్థ తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ కార్పొరేషన్ (తోషిబా) విద్యుత్ ప్రసార, పంపిణీ (టి,డి) పరికరాల వ్యాపార విస్తరణకు మొత్తం 55 బిలియన్ యెన్ (భారత కరెన్సీ ప్రకారం రూ. 3,232 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడితో 2030 నాటికి జపాన్, భారతదేశంలోని తోషిబా కీలక కేంద్రాల ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపు కానుందని సంస్థ అంచనా వేసింది. ఈ విస్తరణ ప్రణాళిక జూలై 2024లో ప్రకటించిన 20 బిలియన్ యెన్ పెట్టుబడిపై కొనసాగింపుగా ఉండగా, పెరుగుతున్న గ్లోబల్ డిమాండ్ కారణంగా అదనంగా 35 బిలియన్ యెన్ పెట్టుబడి పెట్టాలని తోషిబా నిర్ణయించింది. దీని ప్రకారం జపాన్‌లోని కవాసకి హమకవాసాకి ఆపరేషన్స్, భారతదేశంలోని హైదరాబాద్‌లోని తోషిబా ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ (టీటీడీఐ) లలో భారీ విస్తరణ జరగనుంది. తోషిబా గ్రిడ్ సొల్యూషన్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ హిరోషి కనేటా మాట్లాడుతూ, "ప్రపంచ విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతుండటంతో టీ, డి పరికరాల స్థిర సరఫరా మరింత ముఖ్యమవుతోంది. జపాన్‌లో పాత మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, పునరుత్పాదక శక్తి విస్తరణ, కొత్త డేటా సెంటర్ల నిర్మాణం వల్ల డిమాండ్ 2030 నాటికి గణనీయంగా పెరుగుతుందని అంచనా. భారతదేశంలో ఆర్థిక వృద్ధి, పట్టణీకరణ, పునరుత్పాదక శక్తి స్వీకరణ వల్ల విద్యుత్ అవసరాలు వేగంగా పెరుగుతున్నాయి" అని తెలిపారు. శతాబ్దానికి పైగా అనుభవం కలిగిన తోషిబా, స్విచ్‌గేర్, ట్రాన్స్‌ఫార్మర్లు, సర్జ్ అరెస్టర్లు వంటి టీ, డి పరికరాల తయారీలో విశ్వసనీయతకు పేరుగాంచింది. ఈ పెట్టుబడితో భారతదేశంలోని హైదరాబాద్ ప్లాంట్ గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా మరింత బలోపేతం కానుంది.

# ఎల్‌ఎన్ నగర్ 40 డ్వాక్రా సంఘ మహిళలతో మాగంటి సునీత గోపినాథ్ ప్రచారం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ యూసఫ్ గూడ డివిజన్ పరిధిలోని ఎల్‌ఎన్ నగర్ కాలనికి చెందిన 40 డ్వాక్రా సంఘ మహిళలతో యూసుఫ్ గూడ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జూబ్లీహిల్స్ బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ పాల్గొన్నారు. నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో డ్వాక్రా మహిళా సంఘాల మద్దతు తమకు తెలపాలని మహిళా సంఘాల ప్రతినిధులను కోరారు. మహిళలే నేటి సమాజానికి ముందడుగు అని, మహిళలు అన్నింటిలో ముందుండాలని పేర్కొన్నారు.



# బృందావన్ మీడోస్ కాలనీ అభివృద్దికి కృషి చేస్తా : కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ మీడోస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటయిన సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను కార్పోరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి. శశికాంత్, ఉపాధ్యక్షులు జగన్మోహన్‌చారి, ప్రధాన కార్యదర్శి వేణు, ట్రెజరర్ రవితేజ, జాయింట్ సెక్రటరీ రాజు, కార్యవర్గ సభ్యులు అరుణ్, రఘుమారెడ్డి, సహదేవ్ త్రిపాఠి, సౌభాగ్యనగర్ కాలనీ వాసులు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ ' ను తిలకించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడీ జీ దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన "మన్ కీ బాత్" ప్రోగ్రామ్ ను ఆదివారం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాం చందర్ రావు తిలకించారు. నేరేడ్ మెట్ డివి జన్ లోని దేవినగర్ లో బీజేపీ నాయకుడు సంజీవ్ నివాసంలో రాంచందర్ రావు, మల్కాజిగిరి,నేరేడ్ మెట్ కార్పొరేటర్ లు, బీజేపీ నాయకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ కార్పోరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, రాష్ట్ర నాయ కులు ఆర్ కె శ్రీనివాస్, భానుప్రకాష్, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, శర్మ, పరాస్ జైన్, శ్యామ్, అకా రం సాయి, కృష్ణ మోహన్, హరీష్, సుఖేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రమణీయంగా నృత్య అఖండ సేవ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : ప్రాచీన భారతదేశ గొప్పతనాన్ని నృత్య రూపకంలో తెలియజేస్తూ ..10 గంటల పాటు నిర్విరామంగా సాగిన నృత్య రూపకం ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. ప్రముఖ నృత్య శిక్షణాలయం నాద్ బేడ్ డాన్స్ స్టూడియో పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అఖండ నృత్య సేవ పేరిట సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి దేవాలయంలో నృత్య సమర్పణ ఒక భాగంగా ఉండేదని కానీ నేడు ఆ పద్ధతిని మర్చిపోయారనే అంశంతో సాగిన నృత్య రూపకాలు ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకరాలు నాట్య గురువు అర్చన మిశ్రా మాట్లాడుతూ.. రోజువారి కార్యక్రమాలలో నృత్యాన్ని ఒక భాగం చేయాలని సంకల్పంతో కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు తెలిపారు . కార్యక్రమంలో పలువురు వక్తలు, పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## టిపిసిసి కో ఆర్డినేటర్ డా. అరుణ్ కుమార్ గౌడ్ కు ఘనంగా సత్కారం




సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఏఐసిసి క్షేత్రస్థాయి పార్టీని బలోపేతం చేసే కార్యక్రమానికి సంఘటన్ శ్రీ జిన్ అభియాన్ లో ఏఐసీసీ అబ్జర్వర్ ల కార్యక్రమానికి పర్యవేక్షించడానికి జనగామ మరియు మహబూబ్ నగర్ జిల్లాలో విజయవంతంగా ముగించుకొని విచ్చేసిన టిపిసిసి కో ఆర్డినేటర్ డాక్టర్ నాగులూరి అరుణ్ కుమార్ గౌడ్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రవి, రమేష్, శ్రీను అన్న, శివ, రఘు, సురేందర్ నాయకుడు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

అసువులు బాసిన పోలీసు అమర వీరులకు జోహార్లు
కీ॥శే॥ కె.ఎస్.వ్యాస్ ఐపిఎస్
కీ॥శే॥ ఉమేష్‌చంద్ర ఐపిఎస్
కీ॥శే॥ పరదేశి నాయుడు ఐపిఎస్
కీ॥శే॥ సిద్దయ్య ఎస్.ఐ
ఘోరాలు, నేరాల నేపథ్యం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముష్కరుల చేతిలో హతమైన పోలీసు అమర వీరులకు జోహార్లు
సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ, అబిడ్స్ డివిజన్ ఎ.సి.పి. ప్రవీణ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ పి. భరత్ కుమార్ గౌడ్, డి.ఐ., ఎస్.ఐ.లు, ఏ.ఎస్.ఐ.లు, పోలీస్ సిబ్బంది
Begumbazar Police Station All Staff
Space Sponsored by:
Mahmood (Vapi) - 9722575140
Mateen (Hyd) - 8885996975
DLS
Decent Lorry Service
FLEET OWNER'S & TRANSPORT CONTRACTORS
HEAD OFFICE : HYDERABAD
5-5-502, Moazzamjahi Market, Hyderabad - 500 001
Hyd. Booking : 9247179235, 9030777200
Delivery : 9247179236
BRANCH OFFICE: VAPI, GUJARAT
Nirmal Chamber, Godown No 1& 22, Plot No. 163/A, Phase 2, GIDC
Vapi 396195. Gujarat.
(Besides Syed Paper Mill)



దిల్ సుఖ్ నగర్ లో ఉమెన్స్ వరల్డ్ సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులతో అతిధులు కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, పి సి సి కాంపెయిన్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గండి జగన్ యాదవ్
**– హైదరాబాద్, మేజర్‌న్యూస్**

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ॥శే॥ K.S. వ్యాస్ I.P.S
కీ॥శే॥ పరదేశి నాయుడు I.P.S
కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S
కీ॥శే॥ సిద్దయ్య I.P.S
ఘోరాలు, నేరాలు అరికట్టే నేపథ్యంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముష్కరుల చేతిలో హతమైన పోలీసు అమర వీరులకు జోహార్లు
సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది
With due Respect from...
SCOOPS ICE CREAM
SULTHAN BAZAR, KOTI

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ॥శే॥ K.S. వ్యాస్ I.P.S
కీ॥శే॥ పరదేశి నాయుడు I.P.S
కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S
కీ॥శే॥ సిద్దయ్య I.P.S
ఘోరాలు, నేరాలు అరికట్టే నేపథ్యంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముష్కరుల చేతిలో హతమైన పోలీసు అమర వీరులకు జోహార్లు
నారాయణగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది
With due Respect from...
Minerva Grand
Blue Fox Since 1982
Minerva Coffee Shop Since 1987
Secunderabad Hotels Pvt. Ltd.,
040-66994747

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ॥శే॥ K.S. వ్యాస్ IPS
కీ॥శే॥ పరదేశి నాయుడు IPS
కీ॥శే॥ ఉమేష్ చంద్ర IPS
కీ॥శే॥ సిద్దయ్య SI
ఘోరాలు, నేరాలు అరికట్టే నేపథ్యంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముష్కరుల చేతిలో హతమైన పోలీసు అమర వీరులకు జోహార్లు
With best Compliments:
సైఫాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులు – సిబ్బంది
ఎ.సి.పి.యస్. మోహన్ కుమార్, ఎన్‌స్పెక్టర్ - ఎన్.సైదిరెడ్డి, & ఎ.ఐ., ఎస్.ఐ.లు, పోలీస్ సిబ్బంది
Cafe Niloufer
Wahi swad, ek naya andaaz!
Lakdikapul
Cell: 91+ 9154758090
ABR CAFE AND BAKERS PVT LTD
#11-5-422/c/B, Red Hills, Lakdikapul, Hyd - 500004

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ॥శే॥ K.S. వ్యాస్ I.P.S
కీ॥శే॥ పరదేశి నాయుడు I.P.S
కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S
కీ॥శే॥ సిద్దయ్య S.I
ఘోరాలు, నేరాలు అరికట్టే నేపథ్యంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముష్కరుల చేతిలో హతమైన పోలీసు అమర వీరులకు జోహార్లు
బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది
PAKKA LOCAL
REGIONAL FLAVOURS OF INDIA
BY KOTI RAO
/pakkalocalrestaurant
FINE DINE | BANQUETS | HOME DELIVERY
TAKEAWAY | OUTDOOR CATERING
KONDAPUR | GACHIBOWLI | BANJARA HILLS | HITECH CITY

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ॥శే॥ K.S. వ్యాస్ I.P.S
కీ॥శే॥ పరదేశి నాయుడు I.P.S
కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S
కీ॥శే॥ సిద్దయ్య I.P.S
ఘోరాలు, నేరాలు అరికట్టే నేపథ్యంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముష్కరుల చేతిలో హతమైన పోలీసు అమర వీరులకు జోహార్లు
పంజాగుట్ట పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది
With Due Respect from...
పంజాగుట్ట సాయిబాబా ద్వారకా టెంపుల్, పంజాగుట్ట

# భూగర్భజలాలకు 'ప్రాణవాయివు' ఇంకుడు గంతలు..!

- ఫలిస్తున్న వర్షపు నీటి ఒడిసి పట్టి నేలలో ఇంకించే వ్యూహం.
- ఈసారి వర్షకాలంలోనేలలో పెరిగిన ఇంకిన వర్షపు నీరు శాతం.
- గతేడాదితో పోల్చితే 3 నుంచి 9 మీటర్లు పైకి భూగర్భజలాలు.
- నిత్యావసరాల నీటి కోసం ట్యాంకర్లకు తాకిడి తగ్గుముఖం..
- ఇంటింటా ఇంకుడు గుంతలు ఏర్పాటైతే కృషా పేజ్ -4 అవసరం ఉండదు
- సత్ఫలితాలు ఇస్తున్న జలమండలి 'ఇంకుడు గుంతల యజ్ఞం






హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మహా హైదరాబాద్ కాంక్రీట్ జంగిల్‌గా మారి వాన చినుకు నేలలో ఇంకలేక అడుగంటుతున్న భూగర్భజలాలకు ఇంటింటా ఇంకుడు గుంతలు ప్రాణవాయువుగా మారి జీవం పోస్తున్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి సుదూర ప్రాంతాల జలాశయాల నుంచి నీటి తరలించి శుద్ధి చేసి నగర వాసులకు తాగు నీరు సరఫరా చేస్తున్న జలమండలి... నిత్యావసరాలకు అవసరమయ్యే నీటిని కూడా నివాసాల్లోనే అందుబాటులో ఉండే విధంగా వర్షపు నీటి ఒడిసి పట్టి నేలలోకి ఇంకించేందుకు చేపట్టిన 'ఇంకుడు గుంతల యజ్ఞం' సత్ఫలితాలు ఇస్తోంది. బోరు బావుల్లో పాతాళంలోకి వెళ్లిన భూగర్భజలాలు పైకి వస్తుండటంతో నిత్యావసరాల నీటి కోసం ట్యాంకర్లకు తాకిడి తగ్గు ముఖం పడుతోంది.

హైదరాబాద్‌లో ప్రతి ఏటా సగటున 85 నుంచి 89 సెంటీ మీటర్లకుపైగా వర్షపాతం నమోదవుతున్నా.. అందులో కేవలం 0. 75 నుంచి 0.95 శాతం మాత్రమే నేలలోకి ఇంకడం మిగితాది వరద రూపంలో మురుగు కాల్వలో కలిసి వృధాగా పోవడం సర్వసాధారణమైంది. నిత్యావసర నీటి సమస్యను అధిగమించేందుకు. ప్రతివేసవిలో బోరుబావుల్లో నీటిమట్టం అడుగంటి తాగు నీటి కంటే నిత్యావసరాలకు వినియోగించే నీటికి డిమాండ్ పెరగడంతో జలాశయాల్లో నగర అవసరాలకు కేటాయించిన నీరు సర్దుబాటు చేయడం జలమండలికి భారంగా తయారైంది.సరిగ్గా గత ఏడాది జలమండలి మేనేజింగ్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐఏఎస్ అధికారి కే. అశోక్ రెడ్డి తొలి మూడు మాసాల పాటు క్షేత్ర స్థాయిలో పర్యటించి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా డిమాండ్‌కు గల వాస్తవ పరిస్థితిపై ఆరా తీశారు. గృహా సముదాయాల్లో ఎండిపోతున్న బోర్లుగా ప్రధాన సమస్యగా గుర్తించారు. పాతాళంలోకి పడిపోతున్న భూగర్భజలాల పెంపుపై కోసం వినూత్నంగా ఆలోచించి ప్రత్యేక కార్యాచరణకు దిగారు. తాగు నీటి సరఫరాతో పాటు .. నిత్యావసరాల వినియోగించే నీరు అందుబాటులో ఉండే విధంగా వర్షపునీటి సంరక్షణకు నడుం భిగించారు. సరిగ్గా ఏడాది క్రితం అక్టోబర్ 2న సీఎం రేవంత్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులు మీదుగా ' ప్రతి ఇంటా ఇంకుడు గుంత%-%90 డేస్ స్పెషల్ డ్రైవ్' పేరిట కార్యాక్రమానికి ప్రారంభింప జేసి నిరంత యజ్ఞంగా కొనసాగిస్తూ వస్తున్నారు.

**భూగర్భ జలాలు పెరుగుదల :** జలమండలి పరిధిలో కొనసాగుతున్న 'ఇంకుడు గుంతల యజ్ఞం' తో మరియు అధిక వర్షపాతం వలన గత వేసవిలో సగటున 14 నుంచి 28 మీటర్ల వరకు పడిపోయిన భూగర్భజల నీటిమట్టం ఇంకుడు గుంతల ప్రభావంతో రెండు నుంచి 11 మీటర్లకు వరకు పైకి చేరుకున్నాయి. గతేడాదితో పోల్చితే సగటున మూడు నుంచి 9 మీటర్ల వరకు భూగర్భజలాలు పెరిగినట్లు భూగర్భజల శాఖ అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

ఈ వర్షకాలంలో సాధారణ వర్షపాతం కంటే 42 శాతం అధనంగా నమోదైంది. ఒక వైపు సమవద్ధిగా కురిసన వర్షాలు, మరోవైపు ఇంకుడు గుంతల ఏర్పాటుతో నేలలో పెరిగిన ఇంకిన వర్షపు నీరు శాతం భూగర్భజలాల నీటి మట్టం పెంపుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

**12 నుంచి 50 శాతం తగ్గిన ట్యాంకర్ల డిమాండ్:** బోరు బావుల్లో భూగర్భజలాలు పెరగడంతో నిత్యావసరాల వినియోగం కోసం వాటర్ ట్యాంకర్‌కు డిమాండ్ భాగా తగ్గుముఖం పట్టింది. మొత్తం మీద 80శాతం వరకు ట్యాంకర్లకు డిమాండ్ కూకట్‌పల్లి, నిజాంపేట, ప్రగతినగర్, శేరిలింగంపల్లి, మాదాపూర్, మణికొండ, ఎస్ఆర్ నగర్ తదితర డివిజన్ల నుంచి ఉంటుంది. అయితే ఇంకుడు గుంతల ప్రభావంతో భూగర్భజలాలు పెరగడంతో ట్యాంకర్ల బుకింగ్ తగ్గినట్లయింది.గతేడాదితో పోల్చితే ఈ నెల పక్షం రోజుల్లోనే సగటున 12 శాతం తగ్గినట్లు కనిపిస్తోంది.

**డివిజన్ల వారిగా పరిశీలిస్తే:**

1. డివిజన్-2 (వినయ్‌నగర్)లో 50 శాతం, డివిజన్ %-%15 (దుర్గం చెరువు)లో 37 శాతం, 2. డివిజన్-12 (కుత్బుల్లాపూర్)లో 35 శాతం, 3. డివిజన్-10 (సాహెబ్‌నగర్)లో 32 శాతం, 4. డివిజన్- 14 (కాప్రా%-%ఉప్పల్)లో 29 శాతం, 4. డివిజన్-11(ఎల్‌బీ నగర్)లో 25 శాతం, 5. డివిజన్-5 (నారాయణగూడ) లో 23 శాతం, 6. డివిజన్-4 (రేడ్ హిల్స్)లో 20 శాతం, 7. డివిజన్-16 (రాజేంద్రనగర్)లో 16 శాతం, 8. డివిజన్-19 (బోడుప్పల్)లో 14 శాతం, 9. డివిజన్ 13 (మల్కాజిగిరి)లో 11 శాతం, 10. డివిజన్ 17 హాఫీజ్ పేట్ )లో 10 శాతం, 11. డివిజన్ -7 మారేడ్ పల్లి)లో 9 శాతం, 12. డివిజన్ 18 (మణికొండలో ) 6 శాతం వాటర్ ట్యాంకర్లకు బుకింగ్ తాకిడి తగ్గినట్లయంది.

**ఇంటింటా తప్పనిసరి :** ప్రతి ఇంటా భూగర్భ జలాలను రీస్టోర్ చేసుకునే దిశగా 300 చదరపు మీటర్లకంటే ఎక్కువ విస్తీర్ణంలోగల ఇంటి ప్రాంగణంలో ఇంకుడుగుంత తప్పని సరి చేస్తూ జలమండలి చర్యలు చేపట్టింది. ఇందుకోసం ఇళ్ల నిర్మాణాలకు అనుమతించే జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీలకు లేఖరాసింది. పాత, కొత్త నివాస, వాణిజ్య సముదాయాలపై దష్టి సారించింది. మరోవైపు ఇంకుడుగుంతల్లేని నిర్మాణాలను గుర్తించేందుకు 182 ప్రత్యేక బందాలను రంగంలోకి దింపడంతోపాటు 18 ఎన్జీవోలతో అవగాహన కల్పించింది. క్యాన్ నెంబర్ ఆధారంగా ప్రతి నెలా 20 కంటే ఎక్కువ ట్యాంకర్లను బుక్ చేసుకున్న 42,784 ప్రాంగణాలను గుర్తించి ఇంకుడు ్న గుంతలు లేని 16,196 గ హాలకు నోటీసు జారీ చేసింది. నిరుపయోగంలో ఉన్న బోరు బావులను హార్వెస్టింగ్ పిట్‌లతో ఇంజక్షన్ బోర్‌వెల్‌గా మార్చేందుకు ప్రణాళిక రూపొందించింది.

**టార్గెట్ ఇంటింటా ఇంకుడుగుంత-కృష్ణా నాలుగవ దశ లైన్ తో సమానం: జలమండలి ఎండి అశోక్ రెడ్డి,..** సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఇంటా ఇంకుడు గుంత ఏర్పాటు ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ప్రతి నివాస సముదాయంలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకుంటే భవిష్యత్తులో కృష్ణ తాగునీటి సరఫరా పథకం%-%4, కొత్తగా ఇతర నీటి సరఫరా పథకాల నిర్మాణాలు అవసరం ఉండదు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న జలాలు తాగు నీటి అవసరాలక కోసం సమృద్ధిగా సరిపోతాయి. ప్రతియేట వర్షపు నీరు వరదగా మారి మూసీ ద్వారా కృష్ణా నదిలో వృధాగా కలుస్తున్నాయి. వాటినే తిరిగి నగరానికి తరలించేందుకు రూ. కోట్లు వెచ్చిస్తున్నాం. ప్రతి ఇంటా వర్షపు నీటి ఒడిసి పట్టి నేలలోకి ఇంకిస్తే బోరు బావుల్లో భూగర్భజలాల పెరుగుతాయి. ఇది జలశాయల నుంచి నీటి తరలింపునకు ఖర్చు చేసే కోట్లాది రూపాయలు ఆదా అవుతాయి. ప్రతి గృహాసముదాయంలో నిత్యావసర నీరు అందుబాటులో ఉంటుంది. ఇక నుంచి వృదాగా పోతున్న వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోఇంకేలా చేద్దాం. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి ఇంకుడు గుంతల మహా యజ్ఞంలో భాగస్వామ్యం కావల్సిన అవసరం ఏంతైనా ఉంది. లిజలమండలి పరిధిలో భూగర్భజలాల నీటిమట్టం (మీటర్ల)లో ఇలా...

**ప్రాంతం మే-2025 సెప్టెంబర్2025 సెప్టెంబర్-2024 గతేడాదితో పోల్చితే పెరిగింది.**

1. కూకట్‌పల్లి 28.62 7.90 11.29 3.39, 2. ఎస్ఆర్ నగర్ 20.38 14.04 19.10 5.06., 3. మారేడుపల్లి 21.59 3.10 7.71 4.61, 4. జీడిమెట్ల 21.58 6.84 16.37 9.53, 5. ఎర్రగడ్డ 18.50 5.25 8.20 2.95, 6. పటాన్ చెరు 18.30 11.23 12.81 1.58, 7. హస్మత్‌పేట 18.94 2.76 7.99 5.23, 8. ఆర్‌సీపురం 17.17 2.02 11.67 9.65 9. ఫతేనగర్(బాలనగర్) 15.84 8.97 10.17 1.20, 10. ఉప్పల్ 15.53 3.27 10.13 6.86, 11. బాలజీనగర్ (కాప్రా) 11.48 1.08 6.44 5.36

# పరమాత్మపై భక్తి ఉండాలి-కేవీ



ముషీరాబాద్,మేజర్ న్యూస్ ః పరమాత్మపై భక్తి ఉండాలని డా.కేవీరమణాచారి రిటైర్డ్ ఐఏఎస్ అన్నారు.జీవితం విలువతెలియాలంటే భక్తి, దైవ తత్త్వం తెలియాలని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు సహజంగానే మనల్ని చైతన్యం చేస్తున్నాయని ,ఆ ఎరుక మరింత ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. సాహితీ జిగీష -సంస్థ 3వ వార్షికోత్సవంకేవీరమణాచారి క్యాంపు ఆఫీసులో (మాసబ్‌ట్యాంక్)..డా.కేవీ రమణాచారి ఆధ్యాత్మిక ప్రసంగం చేసారు. ఇదో విశేషమైన ప్రత్యేక ఆకర్షణ అని చెప్పవచ్చు. డా.కేవీరమణాచారి, లత దంపతులతో పాటు, సీహెచ్ శివచంద్ర-శ్రీదేవి, పి.సాయిరెడ్డి-సురేఖ దంపతులను సంస్థ ఆత్మీయంగా సత్కరించింది.డా.ఓలేటి పార్వతీశం, ఆచార్య టి.గౌరీశంకర్, ఆచార్య ఫణీంద్ర అతిథులుగా పాల్గొన్నారు. గురువు- అంశంపై కవయిత్రీ సమ్మేళనం జరిగింది. డా.పీవీ శశి కవిసమ్మేళనాన్ని సమన్వయం చేసారు.. కే.లలితాపరమేశ్వరి, ధూళిపాళ అరుణ, పొత్తూరి జయలక్ష్మి, మరుమాముల అపర్ణ, శిష్ట్లా మాధవి, డి.రమణమ్మ, పి.జ్యోతి, ఎం.అలివేణి, మండపాక అరుణ కుమారి -కవితాగానం చేసారు. సాహితీజిగీష వ్యవస్థాపకులు డా.పులిగడ్డ విజయలక్ష్మి, బి.రామచంద్రరావు అధ్యక్షులు, రఘుశ్రీ ఉపాధ్యక్షులుకార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# దీపావళి సమయంలో చర్మ సంరక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు,

## తగిన జాగ్రత్తలతో పండుగ సమయాల్లో చర్మ రక్షణ,

## గాయాల నివారణకు కామినేని హాస్పిటల్స్ నిపుణుల సూచనలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దీపావళి పండుగ ఆనందం, వెలుగులు, కలిసికట్టుగా జరుపుకునే సమయం. అయితే, పటా కులు, కాలుష్యం,హెవీ మేకప్, వాతావరణ మార్పులు వంటి కారణాల వల్ల చర్మం పలు రకాల ఒత్తిడిని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో కామినేని హాస్పి టల్స్ కన్సల్టెంట్ డెర్మటాల జిస్టు డాక్టర్ దీపికా జె సన్బాల్, ప్రజలు తమ చర్మాన్ని రక్షించుకునేందుకు కొన్ని సరళమైన ముందు జాగ్రత్తలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ డాక్టర్ దీపికా తెలిపారు, "ప్రతి ఏడాది దీపావళి సమయంలో కాలిన గాయాలు, చర్మ అల ర్జీలు, కాలుష్యంతో సంబ ంధించిన చర్మ సమస్యలు పెరుగుతుంటాయి. కొన్ని చిన్న జాగ్రత్తలు పెద్ద సమస్యలను నివారించగలమని తెలిపారు. దీపావళి టపాకాయలు ఉపయోగి ంచే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. "టపాకాయలు కాల్చేటప్పుడు చేతుల కు రక్షణ గ్లవ్స్ వాడడం, దగ్గరలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉంచుకోవడం, పొరపాటున గాయం జరిగినా చల్లటి నీటితో కడిగి బర్న్ క్రీమ్ రాయడం వంటి జాగ్రత్తలతో మనం గాయాల బారిన పడకుండా లేదా తీవ్రతను తగ్గించవచ్చు. టూత్పేస్ట్ లేదా నూనె వాడకండి, ఇవి గాయాన్ని మరింత తీవ్రము చేయవచ్చు." కొత్త బట్టలు లేదా కాస్మెటిక్స్ వాడటం వల్ల చర్మ దురద, దద్దుర్లు రావచ్చు. "కాటన్ బట్టలు ధరించండి, సింథటిక్ మెటీరియల్స్ కు వీలైనంతవరకు దూరంగా ఉంచండి. సాధారణంగా మీరు వాడే స్కిన్ కేర్ ఉత్పత్తులనే ఉపయోగించండి. పటాకులు కాల్చిన తర్వాత చేతులు, ముఖం శుభ్రంగా కడుక్కోవాలి." గాలిలో కాలుష్యం అధికమవుతుందనే దృష్ట్యా, మంచి మాయిశ్చరైజర్ మైల్డ్ క్లీన్సర్ వాడాలి. "మొటిమలు లేదా సెన్సిటివ్ చర్మం ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎక్కువ పొగ ఉన్న ప్రదేశాల్లో మాస్క్ ధరించండి. ఆహారం హైడ్రేషన్ గురించి మాట్లాడుతూ, "ఉత్సవకాలంలో తినే ఆహారం ఎక్కువగా ఆయిల్ చక్కెరతో ఉంటుంది. ఇవి మొటిమలను ప్రేరేపించవచ్చు. కాబట్టి సమతు ల్యమైన ఆహారం తీసుకోవాలి, తగినంత నీరు తాగాలని పేర్కొన్నారు. దీర్ఘకాలిక చర్మ సమస్యలు (ఎగ్జిమా, సోరియాసిస్ మొదలైనవి) ఉన్నవారు వైద్యులు సూచించిన మందులు, చికిత్సలను కొనసాగించాలని కూడా ఆమె సూచించారు. "ఉత్సవం ఆనందంగా జరుపుకోవాలి కానీ చర్మ ఆరోగ్యాన్ని త్యజించకూడదు. కొంత జాగ్రత్తతో ప్రతి ఒక్కరూ కాంతివంతమైన, సురక్షితమైన దీపావళిని జరుపుకోవచ్చు." అని డాక్టర్ దీపికా జె. సాంబల్ అన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించండి

## జూబ్లీహిల్స్‌లో...మల్కాజిగిరి నాయకులు ప్రచారం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ను గెలిపించాలని కోరుతూ మల్కాజిగిరి సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ నాయ కులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాగంటి సునీత ఇద్దరు కుమార్తెలతో కలిసి బీఆర్ ఎస్ మల్కాజిగిరి నాయకులు షేక్ పేట్ డివిజన్ లోని శివాజీ నగర్, వినాయక్ నగర్ లో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి మరో మారు బీఆర్ఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మరో సారి జూబ్లీ హిల్స్ లో బీఆర్ ఎస్ గెలిస్తేనే, కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని గ్రేటర్ లో అభివృద్ధి, ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేస్తుంద న్నారు. ఈ ఉప ఎన్నికల్లో పొరపాటున ఎవరైనా కాంగ్రెస్ కు ఓటు వేస్తే అది హైడ్రా విధ్వంసానికి ఆమోదం తెలిపినట్లేనని బుల్డోజర్ పాలన అమలు అవుతుందని హెచ్చరించారు. కావున విజ్ఞులైన జూబ్లీ హిల్స్ ప్రజలు ఈ నియోజకవర్గం సమగ్రాభి వృద్ధికి కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతమ్మని గెలిపించాలని వారు ఇంటి ఇంటికి వెళ్ళి ఓటర్లను కోరారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ ఎస్ మల్కాజిగిరి సీనియర్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, గుత్తి రాంచందర్, వంశీ ముదిరాజ్, కేశెట్టి రాము లు, పవన్, రేవంత్ రెబ్బ వాసు, ప్రవీణ్,వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.













